# SSC PUBLIC EXAMS – TELANGANA STATE

## MODEL PAPER-I

**SUB : తెలుగు ప్రథమభాష** **Class: X** **Paper-II**

**Time : 2 hours 45 min** **Max. Marks : 40**

**సూచనలు :**

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి. అర్థం చేసుకోండి. మిగతా 2.30ని॥ల సమయంలో జవాబులు రాయండి.
2. అన్ని ప్రశ్నలకు జవాబులను, జవాబు పత్రంలోనే వ్రాయాలి.

## Part-A

**II అవగాహన-ప్రతిస్పందన (చదవడం-అవగాహన చేసుకోవడం) (20 మార్కులు)**

**అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5**

సరయూనదీతీరంలో 'కోసల' అనే సుప్రసిద్ద దేశమంది. అందులోనిదే. 'అయోధ్య' అనే మహానగరం. అయోద్య అంటే యోధులకు జయించడానికి శక్యంకానిది. మునుపు దన్ని నిర్మించాడు. కోసలదేశాన్ని దశరథమహారాజు పరిపాలిస్తున్నాడు. అతడు సూర్యవంశంవాడు. మహావీరుడు. దేవతల పోతన రాక్షసులతో ఎన్నో మార్లు యుద్దం చేసినవాడు. ధర్మపరాయణుడు. ప్రజలను కన్న బిడ్డలవలె చూసుకుకేవాడు. వషిష్ఠ వామదేవులు అతని ప్రధాన పురోహితులు, సుమంత్రుడు మొదలగు వారు ఎనిమిది మంది మంత్రు లు ఇతని పాలనలో కోసల దేశ భోగభాగ్యాలతో విలసిల్లింది. ప్రజలు ధర్మవక్తనులై సుఖ సంతోషాలతో ఉన్నారు.

1. నరయూనదీతీరంలో ఏ దేశముంది. దాని మహానగరం ఏది?
2. దేవతల పక్షాన యుద్దం చేసిందెవరు?
3. అయోధ్య అంటే అర్థం ఏమిటి?
4. దశరథుని పురోహితులెవరు?
5. ఈ పేరాకు "శీర్షిక" పెట్టండి?

**ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలు తయారు చేయండి. 5×1=5**

తెలంగాణను స్వప్నించి, శ్వాసించిన మహోపాధ్యాయుడు. జయశంకర్‌గారు వరంగల్ జిల్లా "ఆత్మకూరు" మండలం అక్కంపేట గ్రామంలో లక్ష్మీకాంతారావు మహాలక్ష్మీ దంపతులకు 1934 ఆగష్ట్ 6 న జన్మించాడు. ఉర్దూమీడియం పాఠశాలలు మాత్రమే అందుబాటులో ఉన్న రోజులలో హన్మకొండలోని 'మర్కజీ' పాఠశాలలో ప్రాథమిక విద్య నేర్చాడు. హన్మకొండ న్యూహైస్కూల్‌లో మాధ్యమిక విద్య వరకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎస్.సీ వరకు చదువుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఎ. పూర్తి చేశాడు. అలీగడ్ విశ్వవిద్యాలయాల నుండి పి.జి. పూర్తి చేశాడు.

6.

7.

8.

9.

10.

**ఇ) కింది ఏదైన ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, ప్రతి పదార్థం రాయండి. 1×5=5**

11. తెలంగాణమ్మున గడ్డి ..............................సయ్యాటలాండెన్ దివిన్. (లేదా)

పొత్తంబైకడునేర్పు......................... శ్రీలొంక రామేశ్వరా!

**~~ఈ~~) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×1=5**

ఆఁకొన్న కూడె యమృతము
తాఁకొందక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సోఁకోర్చువాడె మనుజుడు
తేఁకువ గలవాడే వంశతిలకుడు సుమతీ!

12. ఆ.......................... యమృతము

13. 'తేకువ' అంటే అర్థం ...........................

14. పై పద్యము మకుతం ..........................

15. 'సుమతీ' అంటే అర్థం ..........................

16. పద్యంలోని నీతి ఏమిటి?

## III సృజనాత్మకత - వ్యక్తీకరణ (10 మార్కులు)

**అ) కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము. 5×1=5**

17. "గోలకొండ పట్టణం'' ప్రత్యేకతను తెల్పుతూ మిత్రునికి లేఖ రాయండి?

18. మీ ఊరు అందాలను 'వర్ణిస్తూ గేయం' రాయండి.

19. "స్వచ్ఛభారత్ కార్యక్రమము గూర్చి నినాదాలు రాయండి.

**Part-B** సమయం : 30ని॥

## II బాషాంషాలు (వ్యాకరణం) (10 మార్కులు)

ఆ) కింది వానికి సరైన సమాధానం గుర్తున (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి. $20\times{}^1/_2=10$

1. 'పేదాది' శబ్దాలకు "ఆలు'శబ్దం పరమైతే ఏర్పడే సంధి ఏది ( )

అ) ఆత్వసంధి ఆ) గుణసంధి ఇ) రుగాగమ సంధి ఈ) త్రికసంధి

2. 'జగమెల్ల' సరిగావిడదీసిన పదాలను గుర్తించండి ( )

అ) జగము+ఎల్ల ఆ) జగం+ముల్ల ఇ) జగము+ఎలా ఈ) జగ+మెల

3. 'ప్రత్యేకము' ఏ సంధి పదము గుర్తించుము ( )

అ) గుణసంధి ఆ) యణాదేశసంధి ఇ) వృద్ధిసంధి ఈ) ఇత్వసంధి

4. కింది వానిలో 'సవర్ణదీర్ఘ' సంధికి సరికాని పదాన్ని గుర్తించండి. ( )

అ) రామాలయం ఆ) భానూదయం ఇ) సూర్యోదయం ఈ) సచివాలయం

5. 'దశ సంఖ్యగల దిక్కులు' కింది వాటిలో సమానపదం గుర్తించుము ( )

అ) దశదిక్కులు ఆ) దశలలో దిక్కులు ఇ) దిక్కులుదశ ఈ) దశకు దిక్కులు

6. షష్ఠి సమాసానికి ' ఉదాహరణ కాని పదము గుర్తించుము ( )

అ) తెలంగాణ బిడ్డలు ఆ) రోడ్ల కూడలి ఇ) కులాచార్యుడు ఈ) తల్లిదండ్రులు

7. "అన్యపదార్థ ప్రధాన్యత" కలసమాసం ఏది. ( )

అ) ద్వంద్వ ఆ) బహువ్రీహి ఇ) అవ్యయిభావ ఈ) రూపకసమాసం

8. భాషా సంస్కృతులు ఏ సమాసం ( )

అ) ద్విగుసమాసం ఆ) షష్ఠి సమాసం ఇ) ద్వంద్వ సమాసం ఈ) సీన్ తత్పురుష

9. 'ప్రతి పాదం ఒకే పదంతో అంతమయితే అది ఏ అలంకారం ( )

అ) వృత్యానుప్రాస ఆ) ఛేకానుప్రాస ఇ) ఉపమా ఈ) అంత్యానుప్రాస

10. 'బతుకాటలో గెలుపు ఓటములు సహజం' ఈ వాక్యంలో అలంకారం ఏది. ( )

అ) ఉత్ప్రేక్ష ఆ) ఉపమా ఇ) రూపాలంకారం ఈ) స్వభావోక్తి

11. ఒక పద్యపాదం కాని, వాక్యం కాని, ఏ పదముతో పూర్తి అవుతుందో, అదేపదం తర్వాత పాదం లేదా, వాక్యం మొదలయ్యే అలంకారం ఏది. ( )

అ) ముక్తపదగ్రస్త ఆ) ఛేకానుప్రాస ఇ) శ్లేషాలంకారం ఈ) యమకం

12. 'అతిశయోక్తి' అలంకార లక్షణం గుర్తించుము. ( )

అ) ఏదైన విషయాన్ని ఉన్నదున్నట్లుగా వర్ణిస్తే ఆ) ఉపమేయాని మరొక దానిలా ఊహించడం

ఇ) ఉన్న విషయాన్ని, ఉన్నదానికంటే ఎక్కువ చేసి చెప్పడం ఈ) ఊహించి చెప్పడం

13. రాజుబడికి వచ్చి, చదువుకొని, పరీక్షరాసి, ఇంటికి వెళ్ళాడు, ఇది ఏ వాక్యం. ( )

అ) సంశ్లిష్ట వాక్యం ఆ) సంయుక్త వాక్యం ఇ) సామన్యవాక్యం ఈ) పరోక్ష వాక్యం

14. 'ఇంట్లో మాట్లాడే భాష, బడిలో చదివే భాష వేరు వేరు' దానిలోని సామాన్య వాక్యం ఏది.( )

అ) ఇంట్లో మాట్లాడే భాష మరియు బడిలో చదివే భాష వేరు

ఆ) ఇంట్లో మాట్లాడే భాష పేరు. బడిలో చదివే భాష వేరు

ఆ) ఇంట్లో మాట్లాడే భాష, బడిలో చదివే భాష వేరు కాదు ఒకటే

ఈ) ఇంట్లో మాట్లాడే భాష అయిన బడిలో చదివే భాష అయిన వేరు.

15. "రవీంద్రనాథ్ ఠాగూర్ మన జాతీయ గీతం" రాశాడు. సరైన కర్మణీ వాక్యాన్ని గుర్తించండి.( )

అ) రవీంద్రనాథ్ ఠాకూర్ చేత మన జాతీయ గీతం రాయబడింది.

ఆ) మన జాతీయగీతం రవీంద్రనాథ్ఠాగూర్ రాశాడు.

ఇ) మన జాతీయ గీతం రాశాడు రీవీంద్రనాథ్ ఠాగూర్

ఈ) మన జాతీయ గీతం రవీంద్రనాథ్ ఠాగూర్చే రాశారు.

16. నెల్లూరి కేశవస్వామి భారతదేశం గర్వించదగ్గ గొప్ప కథకులలో ఒకడిగా కీర్తింపబడ్డాడు ( )

(సరైన వాక్యమును గుర్తించుము)

అ) భారతదేశం గర్వించదగిన గొప్ప కథకులలో ఒకడిగా నెల్లూరి కేశవస్వామిని కీర్తించారు

ఆ) గొప్ప కథకులలో ఒకడిగా భారతదేశం గర్వించదగిన వారు నెల్లూరి కేశవస్వామిని కీర్తించారు.

ఇ) నెల్లూరి కేశవ స్వామిని భారతదేశం గర్వించదగిన గొప్ప కథలలో ఒకడిగా కీర్తించారు.

ఈ) భారతదేశం కేశవస్వామిని కీర్తించారు.

17. "సుదీర్ఘ కాలంలో అణచివేయబడిన జాతి ఆత్మ తనగొంతు వినిపిస్తుంది" అని నెహ్రూ అన్నాడు.

(పై వానికి పరోక్ష కథను గుర్తించండి) ( )

అ) సుదీర్ఘ కాలంలో అణచివేయబడిన జాతి ఆత్మ తన గొంతు వినిపిస్తుందని నెహ్రూ అన్నాడు.

ఆ) అణచివేయబడిన జాతి ఆతమ్మ తన గొంతు వినిపిస్తుందని నెహ్రూ అన్నారు.

ఇ) సుదీర్ఘ కాలంలో అణచివేయబడిన వారు జాతి ఆత్మ గొంతు వినబడుతుంది.

ఈ) నెహ్రూ సుదీర్ఘ కాలంలో అణచివేయబిన జాతి ఆత్మ యొక్క గొంతు విన్పిస్తుందంటున్నారు.

18. తాను తన ఊరును ప్రేమిస్తున్నానని రాజేష్ అన్నాడు ప్రత్యక్ష కథనం గుర్తించండి. ( )

అ) రాజేష్ అనాడు తాను ఊరును ప్రేమిస్తున్నాని

ఆ) నేను నా ఊరును ప్రేమిస్తున్నాను" అన్నాడు రాజేష్

ఇ) నేను ప్రేమిస్తున్నాను నా ఊరును అన్నాడు.

ఈ) ప్రేమిస్తున్నాడు రాజేష్ తన ఊరును.

19. కింది వాటిలో 'శార్దూలం' గణాలేవి ( )

అ) స-భ-ర-న-మ-య-వ ఆ) న-జ-భ-జ-జ-జ-ర

ఇ) భ-ర-న-భ-భ-ర-వ ఈ) మ-స-జ-స-త-త-గ

20. ప్రతి పాదానికి ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు గల పద్యం ఏది? ( )

అ) ఆటవెలది ఆ) ద్విపద ఇ) తేటగీతి ఈ) కందం